క్లుప్తంగా

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి ఒడిశా రాష్ట్రం పర్లాఖిమిడికి చెందిన ఎస్.అప్పారావు, పద్మావతి దంపతులు గురువారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు ఆలయ సిబ్బంది ఇప్పిలి రంజిత్ శర్మ, బి.ఎస్.చక్రవర్తిలకు విరాళ చెక్కు అందజేశారు. అనంతరం ఆదిత్యున్ని దాతలు దర్శించుకున్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



ఈబీసీ నేస్తం లబ్ధిదారులతో ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం మేజర్ పంచాయతీ శ్రీకూర్మం సచివాలయంలో ఈబీసీ నేస్తం లబ్ధిదారులకు రూ.15 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, మండల పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్ అనిత, వైస్ ఎంపీపీ అంధవరపు బాలకృష్ణ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వెలగాడలో హెల్త్‌సెంటర్ ప్రారంభం



హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

జి.సిగడాం: మండలంలోని వెలగాడ సచివాలయం వద్ద నిర్మించిన హెల్త్‌సెంటర్‌ను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిను మరోసారి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు బొల్లా లక్ష్మి భవాని, భూపతి సురేష్‌కుమార్, ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ఎంపీటీసీ సభ్యురాలు పట్నాన శాంతి, బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నెన ప్రకాశరావు, తిరుమరెడ్డి గౌరీశంకరావు, నాయకులు బొల్లా జనార్దనరావు, గొలుసుపూడి నారాయణరావు, పెద్ది శ్రీనివాసరావు, పెద్ది రమణ, పెద్ది అప్పలదాస్, మీసాల దానకర్ణ, దుంగ వీరయ్య, అప్పలసూరి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులకు ఎంపికైన పోలీసులకు అభినందనలు



డీఎస్పీ వాసుదేవ్

శ్రీకాకుళం క్రైమ్: శ్రీకాకుళం దిశా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఎస్.వాసుదేవరావుకు 2023 ఉగాది పురస్కారాల్లో భాగంగా సేవా పతకం లభించడంతో జిల్లా పోలీసు అధికారులు, దిశా పోలీసు కార్యాలయం సీఐ, ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



ఆర్.శంకరరావు

శ్రీకాకుళం క్రైమ్ : శ్రీకాకుళం రోడ్ సేఫ్టీ లీడ్ ఏజెన్సీ ఎస్ఐ రామముని శంకరరావును ఉగాది 2023 పురస్కారాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ సేవా పతకానికి ఎంపిక చేసింది. ఈ మేరకు స్టేట్ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయం నుంచి ప్రకటన జారీ చేశారు. ఎస్పీ జి.ఆర్.రాధిక ప్రత్యేక అభినందనలు తెలిపారు.



కెల్లి అప్పన్న

శ్రీకాకుళం క్రైమ్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉగాది -2023 పురస్కారాల్లో సేవా పతకం పొందిన విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ హెడ్ కానిస్టేబుల్ కెల్లి అప్పన్నకు పలువురు పోలీసు అధికారులు, విజిలెన్సు సిబ్బంది అభినందనలు తెలిపారు. అప్పన్న సర్వీసు కాలంలో 36 జీఎస్ఈలు, తొమ్మిది క్యాష్ రివార్డులు, గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాల నాడు పలుమార్లు అధికారుల నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

ఘనంగా పుణ్యవతి పేరంటాల మహోత్సవం

లావేరు: బొబ్బాదిపేటలో గురువారం పుణ్యవతి పేరంటాల మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ భూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, లింగాలవలస పంచాయతీ ఉప సర్పంచ్ బొబ్బాది గోవిందరావు, లావేరు హైస్కూల్ పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, భక్తులు పాల్గొన్నారు.



గార: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



లావేరు: గుర్రాలపాలెంలో పథకాలు వివరిస్తున్న సర్పంచ్, కన్వీనర్లు



రణస్థలం: కొచ్చెర్లలో పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో ప్రచార సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి



ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేటలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఇంటింటా సంక్షేమ కాంతులు



జి.సిగడాం: దేవరవలసలో చేనేత కార్మికుల పడుగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు విరబూస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం జి.సిగడాం మండలం దేవరవలసలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల చేనేత మగ్గాలన్నీ మూలకు చేరి బతుకులు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌బాబు అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్న నేస్తం, ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో ఆనందంగా జీవిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నెన ప్రకాశరావు, జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు వాన ప్రమీల, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, ఎంపీటీసీ తిరుమరెడ్డి విజయలక్ష్మి, బాలి అప్పలసూరి, నాయకులు లంకలపల్లి ప్రసాదరావు, తిరుమరెడ్డి లక్ష్మణరావు పాల్గొన్నారు.

గార: మేజర్ పంచాయతీ శ్రీకూర్మంలో వైఎస్సార్ సీపీ యువ నేతధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు నేతృత్వంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గొండు రఘురామ్, మండల పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, బరాటం నాగేశ్వరరావు, గోరు అనిత, ఎంపీపీ అంధవరపు బాలకృష్ణ, కొయ్యాన నాగభూషణం, పీస గోపి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లావేరు: గుర్రాలపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, ఎంపీటీసీ జనపాల భానోజీరావు, నాయకులు శాంతాటి శ్రీనివాసరావు, అల్లంపల్లి నాగరాజు, గట్టేం కృష్ణ, అల్లంపల్లి గోవిందరావు, లుట్ట శ్రీను, ఎస్.అప్పారావు, కె.పున్నారావు, ఎ.శ్రీను, డి.రామారావు, బి.గోవిందరావు, ఎస్.సాయి పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేటలో ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించి కరపత్రాలు అందజేశారు. సర్పంచ్ బొడ్డేపల్లి గజలక్ష్మి, ఎంపీటీసీ గురుగుబెల్లి నర్సింగరావు, నాయకులు బొడ్డేపల్లి సుధాకర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు. ఫరీదుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, నాయకులు సత్తారు గోపి, పైడి రంగనాథం, మొదలవలస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: కొచ్చెర్ల పంచాయతీలో బస్వ దురుగు బాబు, జే.ఆర్.పురంలో బవిరి రమణ, పైడిభీమవరంలో లంకలపల్లి ప్రసాద్, కోష్టలో పైడి శ్రీనివాసరావు, పాతర్లపల్లిలో గొర్లె రాధాకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): 28వ డివిజన్‌లో కరపత్రాలు అందిస్తున్న మండవిల్లి రవి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): 46వ డివిజన్‌లో కరపత్రాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



శ్రీకాకుళం రూరల్: వప్పంగిలో అభివృద్ధి కరపత్రాలను అందిస్తున్న గొండు కృష్ణ, చల్లా రవికుమార్

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం



వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొనసాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కేశవరావుపేట సచివాలయం పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల బ్రోచర్లు అందజేశారు. ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరు పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేరవేస్తోందన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ పట్నాయక్, ఏఓ వై.సురేష్, హౌసింగ్ ఏఈ యు.రాజేంద్రప్రసాద్, వెలుగు ఏపీఎం రాంమూర్తి, ఉపాధి ఏపీవో శోభాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పైడి భాస్కరరావు, జరగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దనరెడ్డి, మూగి శ్రీరాములు, సనపల నారాయణరావు, నక్క కృష్ణమూర్తి, బోర సాయిరాం, మాడుగుల మురళీధర్‌బాబా, కె.వి.వి.సత్యనారాయణ, పైడి నర్సింగరావు, కొత్తకోట సూర్యారావు, గురుగుబెల్లి లక్ష్మున్నాయుడు, పూజారి అప్పారావు, పైడి వరహాలనర్సింహం తదితరులు పాల్గొన్నారు.

ఇంటికే పింఛన్..



ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ మా ఇంటికి వచ్చి పింఛను ఇస్తున్నారు. ఈ జన్మలో జగన్‌బాబును మర్చిపోను. మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలి. నా జీవితంలో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని చూడలేదు. వలంటీర్ సేవలు బాగున్నాయి.

– తాండ్ర అప్పలనర్సమ్మ, పింఛన్ లబ్ధిదారు

క్షయరోగులకు న్యూట్రిషన్ కిట్లు



టీబీ పేషంట్లకు కిట్లు అందిస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో 70 మంది క్షయరోగులకు గురువారం న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ ఎస్.అనూరాధ, డాక్టర్ దానేటి శ్రీధర్, సీనియర్ సిటిజెన్స్ బరాటం ముత్యాలమ్మ, ప్రసాదరావు, చిన్నయిరావు, శ్యాంసుందర్ హాజరై కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ డాక్టర్ దానేటి శ్రీధర్, ముత్యాలమ్మల ఆర్థిక సహకారంతో వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో 1850 మంది టీబీ రోగులు ఉన్నారని, వీరిలో మహిళలకు టీబీ స్కాన్, ఎక్స్‌రే, ఓపీ తదితర పరీక్షలన్నీ 50శాతం రాయితీతో అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, బి.శ్రీధర్, పి.చైతన్య, సతీష్‌కుమార్, పవన్, మహేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఈబీ అధికారులు

రణస్థలం: మత్తు పదార్థాలకు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దని రణస్థలం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ బీహెచ్ కిరణ్ మహేశ్వరి హితవుపలికారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై లావేరు, రణస్థలం మండలాల్లోని పలు గ్రామాలు, శాంతినికేతన్ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంజాయి, హెరాయిన్, నల్లమందు తదితర మత్తు పదార్థాల సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. తల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతారని చెప్పారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఎస్‌కే రహీం, కె.అప్పలస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

విషు ఉత్సవానికి మంత్రి ధర్మానకు ఆహ్వానం



ఆహ్వాన పత్రాన్ని మంత్రికి అందిస్తున్న కమిటీ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని ధర్మశాస్తా ఆలయంలో ఈ నెల 14న జరగనున్న సనాతన సంప్రదాయ విషు మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఆహ్వానిస్తూ కమిటీ సభ్యులు గురువారం కరపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పూణ్ణ సర్వేశ్వరరావు, పాపారావు గురుస్వామి, పొన్నాడ రుషి, బరాటం సంతోష్, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ-1998 అభ్యర్థులకు

నియామక పత్రాలు



లావేరు: అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఈఓ ఈశ్వరరావు

లావేరు: మండలంలో తొమ్మిది మంది డీఎస్సీ-1998 అభ్యర్థులకు వివిధ పాఠశాలల్లో పోస్టింగులు ఇచ్చినట్లు ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు అన్నారు. గురువారం ఎంఈఓ కార్యాలయంలో సంబంధిత ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ జి చంద్రశేఖర్, సీవో ఎస్.నాగరాజు, సిబ్బంది అప్పలరాజు ఉన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో 16 మంది డీఎస్సీ-1998 అభ్యర్థులకు పోస్టింగులు కల్పించినట్లు ఎంఈఓ కె.పున్నయ్య తెలిపారు.

రణస్థలం: ఎన్నో ఏళ్ల ఎదురు చూపులకు సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవతో మోక్షం లభించిందని ఉపాధ్యాయులుగా నియమితులైన డీఎస్సీ-1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అన్నారు. రణస్థలం పరిషత్ కార్యాలయం ఆవరణంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాంలకు వీరు సన్మానించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ చిల్ల వెంకటరెడ్డి, నాయకులు మహంతి పెదరామినాయుడు, కిల్లారి సన్యాసినాయుడు పాల్గొన్నారు.


స్పాట్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని వినతి



డీఈఓకు వినతిపత్రం అందిస్తున్న సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో త్వరలో జరిగే పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పడాల తమ్మినాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి కోరారు. ఈ మేరకు గురువారం డీఈఓ గార పగడాలమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు



ఫస్ట్ ఎయిడ్ కిట్లు, కరపత్రాలతో ఆర్టీసీ సిబ్బంది

శ్రీకాకుళం అర్బన్: డాక్టర్ గొలివి ఆస్పత్రి సౌజన్యంతో శ్రీకాకుళం ఆర్టీసీ 2వ డిపో పరిధిలోని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం 2వ డిపో ఆర్టీసీ బస్సు గ్యారేజ్ ఆవరణలో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ సమక్షంలో 50 ఫస్ట్ ఎయిడ్ కిట్లను కండక్టర్లకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అధినేత డాక్టర్ గొలివి మోహనరావు మాట్లాడుతూ ప్రమాద సమయంలో ప్రథమ చికిత్స పెట్టెలు ఎంతగానో సహాయపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ ప్రతినిధులు, రమేష్, సూరప్పడు, అసిస్టెంట్ మేనేజర్ గంగరాజు, పీఆర్‌వో కె.సుమన్ పాల్గొన్నారు.

ఆమ్‌ఆద్మీ పార్టీకి జాతీయ హోదాపై హర్షం

శ్రీకాకుళం: ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా రావడం ప్రజల విజయమని జిల్లా ఉపాధ్యక్షుడు పైడి రవికుమార్ అన్నారు. నగరంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో నిజాయితీగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో పార్టీ నాయకులు సునీల్‌కుమార్,దనాలకోట రమణ, సంతోష్‌కుమార్ విశ్వనాథం పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేటలో మట్టి నమూనాలు సేకరిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: సచివాలయం యూనిట్‌గా గ్రామాల్లో భూసార పరీక్షలు తప్పనిసరి చేయాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు టి.భవానీ శంకర్ అన్నారు. కేశవరావుపేట రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ బి.రజని, వ్యవసాయాధికారి వై.సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, సర్పంచ్ పైడి భాస్కరరావు పాల్గొన్నారు.

జి.సిగడాం: సాగుపై అవగాహన చేసుకుని పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ యర్రా శారద అన్నారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో భూసార పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఓలు కంబాల జగదీశ్వరారవు, కొమ్ము అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

గార: మట్టి నమూనాల సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ భానుప్రియాంక అన్నారు. నిజామాబాద్‌లో ఆర్‌బీకే సిబ్బందికి మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ దుంపల పద్మావతి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

బృందావనంలో అష్టమి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గార: రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు కాలనీ సమీపంలోని బృందావనంలో గురువారం అష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా శ్రీకృష్ణునికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు చౌదరి దుర్గారావు దంపతులు నిర్వహించారు. అనంతరం శ్రీకాకుళం నగరంకు చెందిన సింహాద్రి శ్రీనివాస్ బృందంచే భజన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలోచౌదరి శ్రీనివాస్, దుర్గాపండా, సాధు జయరాందాస్ నాయుడు, బలివాడ మోహనరావు, ఉపేంద్ర, బి.రామారావు పాల్గొన్నారు.

సైన్స్ పరిశోధనలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరిమిత్రా

శ్రీకాకుళం న్యూకాలనీ: సైన్స్ పరిశోధనలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని విశాఖపట్నం గీతం యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ హరిమిత్రా అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఎస్-20 సైన్స్-20 పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.సత్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ దానేటి శ్రీధర్, కోఆర్డినేటర్ ఎం.ప్రదీప్, సైన్స్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ వై.పోలినాయుడు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శాంతిదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్

శ్రీకాకుళం న్యూకాలనీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్ఫూర్తిప్రదాత అని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కణితి శ్రీరాములు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గురువారం కళాశాల హిస్టరీ విభాగం హెచ్‌ఓడీ సీహెచ్ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అంబేడ్కర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.జోగినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్‌నారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అర్థశాస్త్ర శాఖధిపతి ఎం.శాంతి, టి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బి.పి.మండల్ సేవలు చిరస్మరణీయం



బీపీ మండల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బీహార్‌లో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ మొట్టమొదటి బీసీ /ఓబీసీ సీఎంగా, సంఘ సంస్కర్తగా ప్రజలకు విశేష సేవలందించారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్ట చంద్రపతిరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని జ్యోతిరావుఫూలే పార్కులో బీపీ మండల్ 41వ వర్ధంతి గురువారం నిర్వహించారు. బీసీ సంఘ నేతలు కలగ జగదీష్ యాదవ్, కంఠ వేణు, గుత్తు చిన్నారావు, పిట్ట భాగ్యచంద్ర, కాయితీ వెంకటరమణ, గద్దిబోయిన కృష్ణాయాదవ్ పాల్గొన్నారు.